# పట్ట పగలు పుట్టిందీ.. ఒక నక్షత్రం

**చిత్రం: సుజాత (1980)**

**పాడినవారు: S P బాలు**

**గీతరచయిత: ??**

**సంగీతం: రమేష్ నాయుడు**

---

**పల్లవి:**

పట్ట పగలు పుట్టిందీ.. ఒక నక్షత్రం

సూర్య కిరణ నయన జాత సుజాత..

నా సుజాతా!!

ఎట్ట ఎదుట మెరిసిందీ.. ఈ సాయంత్రం

చంద్ర వదన సదన సీత సునీత..

నా సునీతా!!

పట్ట పగలు పుట్టిందీ.. ఒక నక్షత్రం!!

**చరణం 1:**

అలిగినా చాలు ఆమె రవ్వంత.. శృంగారంలో చిలిపి కవ్వింత..

అలిగినా చాలు ఆమె రవ్వంత.. శృంగారంలో చిలిపి కవ్వింత..

సుప్రభాత సరసిజాత సుజాత.. నా సుజాత..

ప్రణయ ప్రపూత..

ఆమె నా వెయ్యేళ్ళ వేసవి గిలిగింత!!

పట్ట పగలు పుట్టింది.. ఒక నక్షత్రం!!

**<u>చరణం 2:</u>**

ఓర్పులో ఆమె భూమాత.. ఒయ్యారంలో తరుణ సంగీత..

శీలానికి సీత నా సునీత.. నా సునీత

ప్రణయ పునీత..

ఆమె నా నూరేళ్ళ ఆమని పులకింత!!

పట్ట పగలు పుట్టింది.. ఒక నక్షత్రం

సూర్య కిరణ నయన జాత సుజాత..

నా సుజాత.. నా సునీత!!